ప్రతి ఇంట్లో సంక్షేమ ఫలాలు



ఇనిమెర్లలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి, ఎంపీపీ, ఏఎంసీ మాజీ చైర్మన్



నల్లగండ్లలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎంపీపీ గాయం సావిత్రి

హనుమంతునిపాడు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంట్లో సంక్షేమ ఫలాలందాయని ఎంపీపీ గాయం సావిత్రి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి అన్నారు. మండలంలోని నల్లగండ్ల ఎస్సీ కాలనీలో, మెయిన్‌గ్రామంలో, మాలపాటివారిపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి తిరిగి జగనన్న సందిస్తున్న సంక్షే పథకాలు లబ్ధి గురించి అవగాహన కల్పించారు. నవరత్నాల పథకాలతో పేదలకు ఆర్థిక భరోసా కల్పించిన వ్యక్తి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, సర్పంచ్ బత్తుల నారాయణమ్మ, బత్తుల శ్రీనివాసులరెడ్డి, మండల రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం ఈశ్వరమ్మ, వైస్ ఎంపీపీ రుద్రపాటి శోభ, మహిళా సంఘ అధ్యక్షురాలు కస్తాల బేబి, గ్రామస్తులు , తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మళ్లీ పట్టం కడదామని వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజనావెంకటరెడ్డి, దద్దాల సోదరిలు వరలక్ష్మి, పుష్ప, శ్రీదేవిలు అన్నారు. మండలంలోని అయ్యలూరివారిపల్లె పంచాయతీలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఎమ్మెల్యేగా దద్దాల నారాయణయాదవ్, ఎంపీగా డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, సర్పంచ్ ముత్యాల భారతీరెడ్డి, పారిశ్రామికవేత్త ముత్యాల నారాయణరెడ్డి, భూమిరెడ్డి వెంకటరెడ్డి, భైరవకోన ఆలయ చైర్మన్ సిద్దు రమణారెడ్డి, జి.రమణారెడ్డి, ఎం తిరుమల రెడ్డి, సిద్దువెంకటరెడ్డి, పెద్దిరెడ్డి రామిరెడ్డి, భూమిరెడ్డి రామిరెడ్డి, సన్నపురెడ్డి శివారెడ్డి, ముత్యాల రవిచంద్ర, బేరి వివేకానందరెడ్డి, ఎం రమణారెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పామూరు: అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం పనిచేసే వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి పట్టం కట్టి మరోసారి సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకుందామని ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణయాదవ్ సతీమణి దద్దాల మంజుభార్గవి, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం.సరితారెడ్డి, ఎంపీపీ గంగసాని లక్ష్మి అన్నారు. మండలంలోని ఇనిమెర్ల పంచాయతీ పరిధిలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించి ఫ్యాన్‌గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా దద్దాల నారాయణయాదవ్, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపించాలని నమూనా ఈవీఎంలతో ప్రచారం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంధం ఏసురత్నం, సింగిల్‌విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత, సర్పంచ్ సిద్ధమూర్తి లక్ష్మీనారాయణరెడ్డి, వాకమళ్ల కోటిరెడ్డి, బొమ్మన శ్రీనివాసులు, దుగ్గిరెడ్డి సీతారామిరెడ్డి, బొమ్మన రాధ, మాదిరెడ్డి నారాయణరెడ్డి, తాతిరెడ్డి లక్ష్మినారాయణరెడ్డి, గాజులపల్లి శ్రీహరిరెడ్డి, పోలిరామకృష్ణ, వేటూరి మల్లికార్జున, శ్రీనివాసులు, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పీసీపల్లి: పేదల అభ్యున్నతి వైఎస్సార్ సీపీతోనే సాధ్యమని జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఓకేరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో ముమ్మరం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పెదయిర్లపాడులో జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఓకేరెడ్డి, సొసైటీ చైర్మన్ పోలు జయరామిరెడ్డి ఆధ్వర్యంలో, పీసీపల్లి మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి ఆధ్వర్యంలో, మారెళ్లలో పరిమి వెంకట్రావ్ ఆధ్వర్యంలో, తలకొండపాడు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో, చౌటగోగులపల్లిలో సర్పంచ్ నజీర్ బాషా, కోఆప్షన్ కరీంబాయ్ ఆధ్వర్యంలో, నేరేడుపల్లి వైమోహన్‌రెడ్డి, పులి రవి, కోటిరెడ్డి, బోడె కొండారెడ్డి ఆధ్వర్యంలో, గుంటుపల్లిలో పర్చూరి రమేష్, మహేష్ నాగు, ఆదాల కొండారెడ్డి, ఆధ్వర్యంలో, తురకపల్లిలో ఉగ్ర ఆధ్వర్యంలో, బట్టుపల్లిలో వీరంరెడ్డి శివకొండారెడ్డి, నాగేశ్వరరావు, తిరుపతిరెడ్డి, కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.



అయ్యలూరివారిపల్లెలో ప్రచారం చేస్తున్న నేతలు



పెదయిర్లపాడులో ప్రచారం చేస్తున్న నేతలు

పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

కొండపి (సింగరాయకొండ): నియోజకవర్గంలో 283 పోలింగ్ కేంద్రాల్లో మే13న జరగనున్న ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.కుమార్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రచారం కార్యక్రమం ముగిసినందున ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు ఎవరూ కొండపి నియోజకవర్గంలో ఉండడానికి వీలు లేదని, ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల దూరం తర్వాత పార్టీల అభ్యర్థులు శిబిరాలు ఏర్పాటు చేసుకోవచ్చని, 100 మీటర్ల మేర ఓటరు సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్లలోపు ఎటువంటి వాహనాన్ని అనుమతించమని, సమస్యాత్మక గ్రామాలకు చెందిన పోలింగ్ బూత్‌లలో సీసీ కెమెరాలు పర్యవేక్షణలో, సీసీ కెమెరాలు అందుబాటులో లేని కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్ పోలింగ్ పర్యవేక్షిస్తాడని తెలిపారు. ప్రతి రెండు మండలాలకు ఒక బెల్ ఇంజనీర్, ప్రతి 10 పోలింగ్ కేంద్రాలకు సెక్టార్ అధికారులను నియమించామని, పోలింగ్ సిబ్బంది వారికి కేటాయించిన కేంద్రాలకు పోలింగ్ సామగ్రితో చేరుకుంటారని, వారికి అక్కడనే భోజన వసతులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 13వ తేదీ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని ఓటు హక్కు వినియోగించుకునేవారు ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైన ఒక గుర్తింపు కార్డు చూపించి ఓటు హక్కు వినియోగించుకోవచ్చన్నారు. వికలాంగులకు, వృద్ధులకు, గర్భిణులకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశామని, పోలింగ్ కేంద్రాల వద్ద మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కేంద్ర బలగాలు, ర్యాపిడ్ యాక్షన్ టీం బందోబస్తు నిర్వస్తారన్నారు. ఓటర్లు ఎటువంటి అపోహాలు చెందకుండా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

క్లుప్తంగా

వెంకయ్యను కలిసిన మంత్రి సురేష్



వెంకయ్యను సత్కరించిన మంత్రి సురేష్

సింగరాయకొండ (మర్రిపూడి): రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ శనివారం మాజీ పీడీసీసీ బ్యాంకు చైర్మన్, వైఎస్సార్ సీపీ ఒంగోలు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు డాక్టర్ మదాసి వెంకయ్యను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిపై సమీక్షించారు. పార్టీకి పూర్తిగా అండగా ఉంటానని పార్టీ గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని వెంకయ్య మంత్రికి భరోసా ఇచ్చారు. అనంతరం వెంకయ్యను శాలువాతో సత్కరించారు.

జగనన్నతోనే సంక్షేమ పథకాలు

● మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు



సీఎస్‌పురంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు

సీఎస్‌పురం(పామూరు): సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు అన్నారు. స్థానిక ఆయన క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు పేదల భవిష్యత్‌కు సంబంధించినవన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్, ఎంపీ అభ్యర్థి డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిల గెలుపుకోసం కార్యకర్తలు చొరవ చూపాలన్నారు. మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.బుజ్జి, గోను చంద్రశేఖర్‌రెడ్డి, డి.మాలకొండయ్య, నేదురపల్లి రాజారత్నం, బలభద్ర ప్రభాకర్, కొట్టే వెంకటనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల ఏర్పాట్లకు సర్వం సిద్ధం

వెలిగండ్ల: సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు తహసీల్దార్ ఎం డానియేలు తెలిపారు. మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లో 34 పోలింగ్ బూత్‌ల్లో సీసీ కెమెరాలు, విద్యుత్, ఫ్యాన్లు, టేబుల్స్ ఏర్పాట్లు చేశామన్నారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా బారికేడ్లు, మంచినీటి వసతి కల్పించామన్నారు. పోలింగ్ సిబ్బందికి మంచినీరు, భోజనాలు ఏర్పాటు చేశామన్నారు. మహిళా పోలింగ్ సిబ్బందికి ప్రత్యేక ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగు చర్యలు తీసుకున్నట్లు వివరించారు.

జామాయిల్ తోటకు మంటలు



మంటలు ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

సింగరాయకొండ (మర్రిపూడి): ప్రమాదవశాత్తు జామాయిల్ తోటలో మంటలు చెలరేగటంతో తగలబడ్డ సంఘటన శనివారం జరిగింది. ఇది గమనించిన స్థానికులు వెంటనే టంగుటూరు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వటంతో ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పారు. ఇన్‌చార్జి ఫైర్ అధికారి సీహెచ్ బంగారుబాబు, హెడ్ కానిస్టేబుల్ బాలకృష్ణ, కానిస్టేబుల్ కిషోర్ పాల్గొన్నారు.

ముస్లింల మద్దతు వైఎస్సార్ సీపీకే



సీఎస్‌పురంలో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

సీఎస్‌పురం(పామూరు): ముస్లింల మద్దతు వైఎస్సార్ సీపీకే ఉంటుందని సంఘ నాయకులు మొగల్ ఫక్రుద్దీన్, కోఆప్షన్ పఠాన్ మహబు అన్నారు. సీఎస్‌పురంలోని ప్రధాన వీధుల్లో శనివారం ముస్లిం మైనారిటీ నాయకులు వైఎస్సార్ సీపీకి మద్దతుగా స్థానిక వైఎస్సాఆర్‌సీపీ నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా సంఘ నాయకులు మొగల్ ఫక్రుద్దీన్ మాట్లాడుతూ నాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మైనారిటీలకు ఇచ్చిన 4 శాతం రిజర్వేషన్లతో ఎన్నో మైనారిటీ కుటుంబాలు లబ్ధి పొందాయన్నారు. ఆయన బాటలోనే ఆయన తనయుడు సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి కూడా మైనారిటీలకు అన్ని విధాలుగా ప్రాధాన్యం ఇస్తున్నారని వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మరోమారు సీఎంగా జగన్‌ను చేసుకుంటామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులుయాదవ్, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, నారాయణస్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, వర్మ, టి.అశోక్, బసివి చంద్రశేఖర్, పులి మాల్యాద్రి, సిద్దు వెంకటరెడ్డి, షేక్.ఇమాంమ్, షేక్.ఖాజా, రుస్తుం రఫి, షేక్.బుడేసాహెబ్, బత్తుల దేవరాజ్, మన్నేపల్లి రవి, షేక్.నయనకరంత్, షేక్.హేస్సేన్, సత్తార్, షేక్.బుద్దు, షేక్.ఖాదర్, ఆలా రామసుబ్బయ్య, పలువురు పాల్గొన్నారు.

టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరిక



వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి

వెలిగండ్ల: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం అయితేనే సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగుతాయని జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని జిల్లెళ్లపాడులో మేడం లక్ష్మీనారాయణరెడ్డి, శెట్టి సత్యం ఆధ్వర్యంలో జనసేనకు చెందిన విష్ణు నారాయణ, రాజు, బాలనారాయణ, రఘురాములు, అశోక్, విష్ణునారాయణ, సూరినారాయణ, లక్ష్మీనారాయణ శనివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. పూలికుంట్లకు చెందిన కాకర్ల నాగయ్య టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రామన తిరుపతిరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి, జేఏసీ మండల కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం , సింగిల్‌విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, రామలింగాపురం సర్పంచ్ గజ్జల నాగేశ్వరరెడ్డి, నాయకులు యెలికె నారాయణ, టి నవకుమార్, కె వెంకట్రామయ్య పాల్గొన్నారు.

ప్రమాదంలో 4 గేదెలు, దూడ మృతి

జరుగుమల్లి (సింగరాయకొండ): ప్రమాద వశాత్తు వేగంగా వస్తున్న కారు ఢీ కొనడంతో 4 గేదెలు, దూడ మృతి చెందిన సంఘటన శనివారం జరుగుమల్లి మండల పరిధిలోని బీకే క్రషర్ కంపెనీ సమీపంలో జాతీయరహదారిపై జరిగింది. ఈ ఘటనలో కారు ముందుభాగం తీవ్రంగా దెబ్బతింది. స్థానికుల సమాచారం ప్రకారం ఒంగోలు వైపు వెళ్తున్న కారు ఎదురుగా వస్తున్న గేదెలను ఢీ కొనడంతో ఈ ఘటన జరిగిందన్నారు. ఈ ఘటనపై ఇరువర్గాల నుంచి ఫిర్యాదులు రాలేదని వివరాలు తెలియాల్సి ఉందని ఎస్సై వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా తెలిపారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించండి



జమ్ములపాలెంలో ఓట్లు అభ్యర్థిస్తున్న సర్పంచ్ రావూరి స్నేహ, మహిళలు

టంగుటూరు: మంత్రి, కొండపి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఇద్దరిని ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని జమ్ములపాలెం సర్పంచి రావూరి స్నేహ అన్నారు. మండలంలోని జమ్ములపాలెంలో శుక్రవారం రాత్రి మహిళలు 200 మంది భారీగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామంలోని మౌలిక వసతులైన రోడ్లు, డ్రైనేజీలు, వీధి లైట్లు తదితర వాటితో అభివృద్ధి జరుగుతుంది, సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందుతాయన్నారు.

ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయండి

● కలెక్టర్ దినేష్‌కుమార్



ఆర్డీఓతో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

కనిగిరి రూరల్: ఎన్నికల సామగ్రి పంపిణీ, ఏర్పాట్లను ప్రణాళికాబద్ధంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ దినేష్ కుమార్ తెలిపారు. కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దినేష్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రణాళికా ప్రకారం ఏర్పాటు చేయాలన్నారు. వర్షం కురిసినా ఇబ్బంది లేకుండా వాటర్ ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేసేలా సూచనలు చేశారు. పోలింగ్ సిబ్బందికి ప్రాంగణంపై అవగాహన కల్పించేలా సైన్ బోర్డులు, బ్యారికేడ్లు, సిటింగ్ ప్రక్రియ మొత్తం వీడియోగ్రఫీ, మేనేజ్‌మెంట్ సిబ్బందికి భోజన సౌకర్యాలు తదితర అంశాలపై ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ పి.జాన్ ఇర్విన్‌కు సూచనలు చేశారు.

మోసకారి చంద్రబాబును నమ్మొద్దు



ర్యాలీలో దద్దాల మంజు భార్గవి, చైర్మన్ గఫార్, ఏఎంసీ మాజీ చైర్మన్ సరితారెడ్డి, వైస్ చైర్మన్ పులిశాంతి, కౌన్సిలర్లు

కనిగిరి రూరల్: ఫ్యాను గుర్తుకు ఓటేయండి.. జగనన్నను సీఎం చేయండి . ఓట్ ఫర్ ఫ్యాన్ అనే నినాదంతో పట్టణంలో శనివారం మహిళలు ప్రజాప్రతినిధులు, నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ సతీమణి దద్దాల మంజు భార్గవి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. మోసకారి చంద్రబాబు మాటలు నమ్మొద్దన్నారు. టీడీపీ మేనిఫెస్టో అంతా బూటకమన్నారు. 14 ఏళ్ల చంద్రబాబు పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం హామీలన్నీ నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే ఫ్యానుగుర్తుకు ఓటేసి జగనన్నను మళ్లీ సీఎం చేయాలన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితారెడ్డి, వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, కౌన్సిలర్లు రామనబోయిన ప్రశాంతి, పసుపులేటి దీప, ఎస్‌కే జాస్మిన్, దేవకి సత్యావతి, కే లక్ష్మీ మోహన్, నాగూర్‌బీ, భారతీ, దుర్గమ్మ, నాగమణి, భాగమ్మ, షకీలా, ప్యారీజాన్, తదితరులు పాల్గొన్నారు.